# సంపూర్ణ హృదయంతో గ్రహించే జ్ఞానం

ప్రియ మిత్రులారా,

శివాజీ గురువైన స్వామి రామదాసు రామాయణ కథాగానం ఎంత దివ్యమైన విధంగా చేసేవారంటే, సాక్షాత్తు ఆంజనేయస్వామే స్వయంగా అదృశ్యంగా ఉంటూ ఎంతో శ్రద్ధగా వింటూండేవారని చెబుతూ ఉంటారు పెద్దలు. ఇలా చెబుతూండగా, ఒక సందర్భంలో, హనుమంతుడు సీతామ్మవారిని మొట్టమొదటిసారిగా చూసినప్పటి దృశ్యాన్ని, ఆమెను బందీగా తీసుకువెళ్ళిన ఘట్టాన్ని వర్ణిస్తూ ఉన్నారు రామదాసు. రావణాసురుని ఉద్యానవనంలో, చుట్టూ తెల్ల..ని పువ్వుల మధ్య సీతామ్మవారు కూర్చున్నట్లుగా హనుమంతులవారు చూశారని రామదాసుగారు చెప్పడం జరుగుతుంది.

ఈ కథను ఎంతో లీనమై వింటున్న హనుమంతుడు ఒక్కసారిగా ఉలిక్కిపడి కళ్ళుతెరుస్తాడు. అదృశ్యంగా అజ్ఞాతంగా ఉన్న తనను తాను బయటకు ప్రకటించుకొని, "అయ్యా, మీరు చెబుతున్న రామకథను ఎంతో శ్రద్ధగా ఆనందంగా వింటూ ఉన్నాను, ఎందుకంటే నా స్వామికి సంబంధించిన కథలంటే నాకెంతో ప్రీతి. అయితే మీరు చెప్పినదానిలో ఒక చిన్న వివరణ సరిగ్గా ఉన్నట్లుగా లేదు, ఇలా చెప్తున్నందుకు క్షమించండి. రావణుడి తోటలో ఉన్నవి మీరు వివరించినట్లుగా తెల్ల పువ్వులు కావు, అవి ఎరుపు రంగు పువ్వులు. నేను స్వయంగా అక్కడే ఉన్నాను కాబట్టి, నా కళ్ళతోనే నేను నేరుగా చూశాను కాబట్టి యదార్థం చెబుతున్నాను," అంటాడు హనుమంతుడు.

రామదాసుగారి కథ చెప్పే విధానంలో గొప్పదనం ఏమిటంటే వారు దివ్యదృష్టితో చూస్తూ కథను వినిపించేవారు; అందరిలా మామూలుగా రామాయణ కథను కేవలం చెప్పడమే కాకుండగా, భగవద్గీతను సంజయుడు నేరుగా చూసినట్లుగానే, రామదాసుగారు కూడా నేరుగా తన దివ్యదృష్టితో చూస్తూ, చూసింది-చూసినట్లుగా చెప్పేవారు. అటువంటి గ్రహణశక్తికి సంబంధించిన సామర్థ్యాల వల్ల కలిగేటువంటి గొప్ప ఆత్మవిశ్వాసంతో, హనుమంతులవారితో, "మీకు వివరం సరిగ్గా గుర్తుండకపోవచ్చును, కాని అక్కడున్నవి మాత్రం నిశ్చితంగా తెల్లటి పుష్పాలే " అని రామదాసుగారు ఎంతో ఆత్మవిశ్వాసంతో హనుమంతులవారికి వివరిస్తారు.

"అయితే ఈ విషయాన్ని రామచంద్ర ప్రభువునే అడుగుదాం" అనుకుంటూ ఇరువురూ శ్రీరాముని సమక్షానికి వెడతారు."

వారివురి అభిప్రాయాలను ప్రశాంతంగా విన్న తరువాత, శ్రీరామచంద్రుడు, అక్కడ నేను లేను కాబట్టి, మీ తగువు నేను తీర్చలేనంటాడు.

అయితే మనం సీతామ్మవారి వద్దకు వెడదాం, ఆమె పువ్వులు ఎర్రగా ఉన్నాయో లేదో సరిగ్గా చెప్పగలుగుతారు, అని అంటారు హనుమంతులవారు. అలా ఇరువురూ రామచంద్రుని వద్ద నుండి సీతామ్మవారి వద్దకు వెళ్ళడం జరుగుతుంది.

సీతామ్మవారికి విషయం వివరిస్తారు. దానికి ఆమె,"రామదాసు చెప్పినది నిజమే. అక్కడున్న పువ్వులు తెల్లని పూలే, ఎరుపు పూలు అస్సలు కాదు" అని చెప్పడం జరుగుతుంది.

"అదెలా సాధ్యం?అని హనుమతులవారు ఆశ్చర్యపోతారు. నా కళ్ళతో నేను స్వయంగా చూశానే, పువ్వులు ఎర్రగానే ఉన్నాయే!" అంటూ ఆశ్చర్యపోతారు హనుమంతులవారు.

"నిజమే, నువ్వు వాటిని ఎర్రటి పువ్వులుగానే చూశావు. కాని నన్ను నువ్వు రావణుడి బందీగా ఉన్నానని అప్పుడే తెలుసుకున్న మూలాన నీ కళ్ళు కోపంతో ఎరుపెక్కి ఉన్నాయి.అందుకే ఆ పువ్వులు నీకు ఎర్రగా కనిపించాయి" అని చెప్పింది సీతమ్మ.

హనుమంతులవారు అప్పుడు ఎంత కోపంగా ఉన్నారంటే, ఆయన దృష్టే మారిపోయింది. తెల్లటి పువ్వులు కూడా కోపంగా ఎరుపెక్కినట్లుగా కనిపించాయి. ఆ ఒక్క క్షణం మాయలోకి ప్రవేశించాడాయన. ఆ భ్రమ వల్ల సత్యం, అసత్యంగానూ, అసత్యం సత్యంగానూ గ్రహించడం జరిగింది. సరైన ఆలోచన లేకపోవడం వల్ల

యదార్థాన్ని, యదాతథంగా చూడలేకపోవడానికి, సరైన
ఆలోచనా విధానం లేకపోవడానికి, సరైన అవగాహన
లేకపోవడానికి గల మూల కారణం మనం మన
అంతరంగంలో మోస్తున్న - మన ఈ సంస్కారాలే.

కలిగిన స్థితి అది, పొరపాటు అవగాహనతో కూడిన స్థితి అది.

అలాగే ఒంటరిగా రాత్రిపూట భయంతో నడిచే యాత్రికుడున్నాడనుకోండి, చీకట్లో ఒక మిణుగురు పురుగు కనిపిస్తే దాన్ని దెయ్యంగా భావిస్తాడు; అలాగే ఒక త్రాడును చూసి పాముగా భావిస్తాడు. మరో వ్యక్తి తన బాస్ తో అర్ధరాత్రి ఫోనులో మాట్లాడితే, అతని భార్య అతన్ని శంకిస్తుంది. రెండు సందర్భాల్లోనూ కూడా యదార్థం చూడటం జరగడం లేదు; ఎందుకంటే తప్పుడు ఆలోచనతో గ్రహించడం వల్ల. రెండు సన్నివేశాలూ కూడా తెలియని విషయాలతోనే ప్రారంభమయ్యాయి: 1. మిణుగురు పురుగు వెలుగు యొక్క మూలం తెలియకపోవడం వల్ల, తాడును యథాతథంగా గుర్తించకపోవడం వల్ల;2. ఫోనులో ఉన్న అవతలి వ్యక్తి తెలియకపోవడం వల్ల. ప్రతీక్షణమూ మనం ఇలా తెలియనివాటిని ఎదుర్కొంటూనే ఉంటాం, కాని భ్రమలు-భ్రాంతులు కలగడానికి మనం అవకాశం ఇవ్వవలసిన అవసరం లేదు.

ఈ ఉద్వేగపరమైన జ్ఞాపకాల భాండాగారం మనకు
జరిగే సంఘటనలను అర్థం చేసుకోవడంలో మనలను
శాసిస్తాయి. రంగు-రంగుల కళ్ళద్దాలతో మనం
ప్రపంచాన్ని చూస్తున్నట్లుగానే ఇది కూడా.

ఈ మాయలో పడటానికి గల కారణం, దాని మూలమేమిటో బాబూజీ మహారాజ్ గుర్తించారు. యదార్థాన్ని, యదార్థంగా చూడలేకపోవడానికి, సరైన ఆలోచనా విధానం లేకపోవడానికి, సరైన అవగాహన లేకపోవడానికి గల మూల కారణం మనం మన అంతరంగంలో మోస్తున్న - ఈ మన సంస్కారాలే.

సంస్కారాలంటే, తీవ్రమైన ఉద్వేగపరమైన ప్రభావంతో కూడిన అనుభవాల తాలూకు ఏర్పడిన ముద్రలు. అవి చేతనంలో నిక్షిప్తమై ఉపచేతనంలో ఉండిపోతాయి. అవి సూక్ష్మంగా పని చేస్తూ మన జీవితాలను ప్రభావితం చేస్తూ ఉంటాయి; ఇవే మన ప్రస్తుత యదార్థాన్ని, గతం తాలూకు అనుభవాల అద్దాల గుండా చూసేలా చేస్తాయి. మన పాత ఉద్వేగాలు, ఆలోచన విధానాలు మన ప్రస్తుత యదార్థంపై రుద్దబడి, ఫలితంగా పక్షపాత ధోరణిగా తయారవుతుంది. ఈ ఉద్వేగపరమైన జ్ఞాపకాల భాండాగారం మనకు జరిగే సంఘటనలను అర్థం చేసుకోవడంలో మనలను శాసిస్తాయి. రంగు-రంగుల కళ్ళద్దాలతో మనం ప్రపంచాన్ని చూస్తున్నట్లుగానే ఇది కూడా.

నాకు విజర్డ్ ఆఫ్ ఓజ్ అనే పుస్తకం గుర్తొస్తోంది; ఆ ఓజ్ అనే నగరం అంతా మరకతమణిలా ఆకుపచ్చగా ఉండేదట; కాని అది ఒక భ్రాంతి మాత్రమే. ఓజ్ కూడా అన్ని నగరాల్లాగే ఒక నగరం. ఆకుపచ్చగా ఉంటుందన్న భ్రాంతి ఎందుకుందంటే, అక్కడుండేవాళ్ళమదరూ కూడా ఆకుపచ్చ కళ్ళద్దాలు అన్ని వేళలా ధరించాలన్న శాసనం ఉండటం వల్ల. ఆకుపచ్చ కళ్ళద్దాల వల్ల నగరం అంతా పచ్చగా ఉన్నట్లుగా కనిపించేది అంతే.

**నిజమైన పక్షపాత రహిత దృష్టితో చూస్తే, వస్తువులు యథాతథంగా, ఉన్నదున్నట్లుగా కనిపిస్తాయి. ఉద్వేగస్థాయిలో ఎటువంటి నిర్ణయానికి రాకుండా, ఎటువంటి నిర్ధారణకు రాకుండా, ఏదీ జోడించకుండా, ఏదీ తీసివేయకుండా ఉన్నదున్నట్లుగా గ్రహించగలుగుతాం. యథార్థాన్ని యథాతథంగా చూసే నిజమైన దృష్టి, మనలో కనిపించకుండా ఉండే అడ్డుపడే తత్త్వాలన్నీ తొలగిపోయిన తరువాత కలుగుతుంది. మన శాస్త్రాలు ఈ శుద్ధమైన దృష్టినే "దర్శనం"అని చెబుతాయి.**

అది కల్పన మాత్రమే, కాని మనం నిజంగా జీవితాన్ని పరికించే దృష్టి మాత్రం అలాగే వక్రంగా ఉంటుంది. మన జీవితాల్లో అనుభవించేటువంటి పక్షపాత ధోరణులు ఇంకా దారుణంగా ఉంటాయి; ఎందుకంటే ఓజ్ నగర పౌరుల దృష్టికి అడ్డుపడినది కేవలం ఒక రకమైన కళ్ళద్దాల జోడే, కాని మనలను వస్తువులను యథాతథంగా గ్రహించకుండా చేసేవి అనేకమైన కళ్ళద్దాలు. ఒక కళ్ళజోడైతే తొలగించేయవచ్చు, కాని మన దృష్టిని వడపోసేవి మనలో చాలా లోలోతుల్లోకి నాటుకుపోయున్నాయి; అవి మన చేతనంతోపాటుగా ఒక జన్మ తరువాత మరో జన్మకు కొనసాగుతూ ఉంటాయి కూడా. మనం వేసుకునే కళ్ళద్దాలకు ఒక రంగు కాదు ఎన్నో రంగులు ఆ అద్దాల్లో నిండి ఉన్నాయి; ఎన్ని రంగులున్నాయంటే, ఆ అద్దాల్లో ఇంచుమించుగా పారదర్శకతే ఉండనంతగా ఉంటాయి. పైగా వివిధ రకాలఈ రంగులు, లోలోతుల్లో చైతన్య పొరల్లో ఉండే ఈ రంగులు చెప్పకుండానే లోపలి నుండి బయటకు ఊరుతూ ఉంటాయి. ఈ విధంగా సత్యం యొక్క వెలుతురు మన చైతన్యంలోకి ప్రవేశించకుండా నిరోధింపబడినప్పుడు మనం చీకటిలో ఉండవలసి వస్తుంది, ఒక రకమైన నరకం అది.

సంస్కారాలు మనలను యదార్థాన్ని పక్షపాత ధోరణితో గ్రహించేలా చేస్తాయి; ఇవి మంచివనీ, ఇవి చెడ్డవనీ నిర్ణయించేలా చేస్తాయి. కొన్ని వస్తువులు అందంగానూ, కొన్ని వికారంగానూ ఉన్నట్లు, కొన్ని పవిత్రమైనవిగానూ, కొన్ని అపవిత్రమైనవిగానూ ఉన్నట్లుగా భావించేలా చేస్తాయి. పవిత్రత, సౌందర్యం అంతటా ఉన్నాయన్న విషయాన్ని మరచిపోయతూ ఉంటాం. నిర్ణయం తీసుకునే వ్యక్తి దృష్టిని బట్టి ఉంటుంది. దాన్ని మనం యదార్థానికి ఆపాదిస్తాం. నిజమైన పక్షపాత రహిత దృష్టితో చూస్తే, వస్తువులు యథాతథంగా, ఉన్నదున్నట్లుగా కనిపిస్తాయి. ఉద్వేగస్థాయిలో ఎటువంటి నిర్ణయానికి రాకుండా, ఎటువంటి నిర్ధారణకు రాకుండా, ఏదీ జోడించకుండా, ఏదీ తీసివేయకుండా ఉన్నదున్నట్లుగా గ్రహించగలుగుతాం. యథార్థాన్ని యథాతథంగా చూసే నిజమైన దృష్టి, మనలో కనిపించకుండా ఉండే అడ్డుపడే తత్త్వాలన్నీ తొలగిపోయిన తరువాత కలుగుతుంది. మన శాస్త్రాలు ఈ శుద్ధమైన దృష్టినే "దర్శనం"అని చెబుతాయి.

చాలా మంది దర్శనం అంటే ఒక మహాత్ముడిని కేవలం చూడటంగా భావిస్తూ చాలా పరిమితంగా అర్థం చేసుకుంటూ ఉంటారు. అలా శ్రీకృష్ణ భగవానుడిని ఆయన జీవితకాలంలో ఎంతో మంది చూశారు; కాని ఆయనను యథార్థంగా యథాతథంగా చూసివారు చాలా తక్కువ. మరి నిజంగా ఆయనను దర్శనం చేసుకున్నదెవరు? నాకు ఈ సందర్భంలో బాబూజీ వాక్యం గుర్తొస్తోంది: "నన్ను చూడాలని చాలా మంది

వస్తారు; కాని నిజానికి ఎవ్వరూ చూడకుండానే వెళ్లిపోతారు" అని అంటూండేవారు.

చాలా మంది కృష్ణుడిని ద్వేషించేవారు. కొంతమందే ప్రేమించేవారు. దుర్యోధనుడు అవమానించేవాడు, కృష్ణుడు కేవలం మాయగాడనేవాడు. అర్జునుడు ఆరాధించేవాడు కాని కేవలం తన నేస్తంగా మాత్రమే పరిమితంగా చూసేవాడు. చివరికి రాధ కూడా కృష్ణుడంటే అమితమైన ప్రేమ గలదైనా కూడా కృష్ణుడిని ఈ సమస్త విశ్వానికే ప్రభువుగా గుర్తించలేకపోయింది. అందరూ తమ తమ పరిమిత దృక్పథంతో చూసినవారే. ఎవ్వరూ సంపూర్ణ సత్యాన్ని యథాతథంగా దర్శించలేకపోయారు.

ఎందుకంటే ప్రతీ వ్యక్తీ కూడా ప్రత్యేకంగా ఉంటాడు. ప్రపంచంలో ఉన్న ఇన్ని కోట్ల కోట్ల మందిలో ఎన్ని అభిప్రాయాలుంటాయో ఊహించండి; భూమ్మీద మనం ఉన్న ఈ క్షణంలో వీటన్నిటి ప్రభావం ఎలా ఉంటుందో; ఎన్ని వ్యక్తిగత దృక్పథాలున్నాయో ఊహించండి ఒకసారి. దీని పర్యవసానంగా అసమ్మతి, అనైక్యత ఏర్పడతాయి.

మనం ముందు నుండీ ఇలా ఉన్నవాళ్ళం కాదు. మొట్టమొదట్లో ప్రతీ వ్యక్తిగత చేతనం ఒకేలా ఉండేది. అందరిలోనూ సమానంగా ఈ యదార్థానికి సంబంధించిన శుద్ధ దర్శనమే ఉండేది. సరైన ఆలోచనా విధానం లేకపోవడం వల్ల బేధాభిప్రాయాలు ప్రవేశించాయి; అలా మనం చిన్ని-చిన్ని వ్యక్తిగత ప్రపంచాలు సృష్టించుకోవడం ప్రారంభించాం. బాబూజీ వీటిని ఎవరి ద్వీపాలు వాళ్ళు సృష్టించుకున్నారనేవారు; ఏకత్వం నుండి దూరంగా ఎవరికి వారు ఉండేలా ఒంటరితనం దిశగా ఈ ద్వీపాలు ఒకదానికొకటి దూరంగా జరగుతూ ఉండటం మొదలయ్యింది. అహంకారం నడిపించే అస్తిత్వాలుగా మనం మారిపోయాం.

అహం స్వాభావికంగానే స్వార్థపూరితంగా ఉంటుంది; తన ఉనికిని కాపాడుకోవడమే అహం కోరుకునేది. తన గుర్తింపు ఎక్కడ నాశనమయిపోతుందన్నదే అహం యొక్క మహాభయం. అహం తన మృత్యువు కంటే, శారీరక మృత్యువునే ఎక్కువగా ఇష్టపడుతుంది. తన అస్తిత్వం ఎప్పటికీ కొనసాగించుకోవడంలోనే నిమగ్నమై ఉంటూ, అద్దంలో తనను తాను చూసుకుని ఇంకా ఉన్నానని తృప్తి పడుతూ ఉన్నట్లుగా, ఎప్పుడూ తనను తాను చూసుకుంటూ ఉండాలనుకుంటుంది.

అహానికి తనకంటూ ఒక స్వరూపం లేనప్పుడు తనను తాను ఎలా చూసుకుంటుంది? తెలుసుకోగలిగిన వస్తువులలో తనను తాను చూసుకుంటుంది. గ్రహించగలిగిన విషయాల్లోనూ, మనస్సాక్షికి బాహ్యంగా ఉండే వస్తువుల్లోనూ తనను తాను చూసుకుంటుంది. బాహ్యంగా ఉండేటువంటి వస్తువులను సూచిస్తూ 'అది నేనే 'అని స్వయంగా ప్రకటించుకుని తృప్తి పడుతుంది. ఇలాగే తనను తాను మనసులోనూ, శరీరంలోనూ

నిజమైన ఆత్మదర్శనం జరగాలంటే ఈ అహం ఏర్పరచుకున్న తప్పుడు గుర్తింపులన్నీ పూర్తిగా రాలిపోవాలి.

కూడా చూసుకుంటుంది, అలాగే శరీరానికి బాహ్యంగా ఉండేవాటిల్లో కూడా చూసుకుంటూ ఉంటుంది; ఉదాహరణకు సంస్కృతి, భాష, రుచి, సంపదలు వగైరాల్లో కూడా తనను తాను చూసుకుంటుంది.

బాబూజీ ఒక లేఖకు సమాధానం వ్రాస్తూ ఒకసారి: "నీకు మహాపురుషులను దర్శించాలనుండటం మంచిదే. కాని నీ స్వీయదర్శనం కోసం ప్రయత్నించడం ఇంకా మంచిది" అని వ్రాసారు. నిజమైన ఆత్మదర్శనం జరగాలంటే ఈ అహం ఏర్పరచుకున్న తప్పుడు గుర్తింపులన్నీ పూర్తిగా రాలిపోవాలి. కాని అహానికి ఈ తప్పుడు గుర్తింపులతో చాలా అనురాగం ఉంటుంది. వాటిని ఏమాత్రం బెదిరించినా దురాక్రమణకు దిగుతుంది. ఒక్కసారి ఊహించండి: మీలో భాగమై ఉన్నదాన్ని ఎవరైనా విమర్శించారంటే ఏమవుతుందో ఊహించండి! అది మతం కావచ్చు, జాతి కావచ్చు, కులం కావచ్చు, మీ కుటుంబం కావచ్చు, వగైరా, వగైరా ఇవన్నీ నిజమైన గుర్తింపుకు తొడిగిన ముసుగులే.

నొక్కి నొక్కి హుంకరించే అహంకారాలు ఐకమత్యాన్ని నాశనం చేసేవిగా ఉంటాయి. ఒక సమూహంలో పని చేస్తున్నప్పుడు ఇతరులు మీ కంటే భిన్నంగా పనులు చెయ్యాలనుకుంటారు. మీరు కూడా గనుక మీ స్వంత ఆలోచనలకే కట్టుబడి ఉంటే, ఇతరుల నుండి వచ్చే నిర్మాణాత్మకమైన సూచనలు కూడా బెదిరింపుల్లా అగుపిస్తాయి. ఒక గ్రూపులోఅందరూ పని చేస్తున్నప్పుడు "నా దారే రహదారి" అనే ధోరణిని అనుసరిస్తున్నామనుకోండి, ఒక్కసారి ఊహించండి ఫలితం ఎలా ఉంటుందో! మనం గనుక పట్టు-విడుపు పాటిస్తూ అహంకారసమస్యలను నివారించుకోగలిగితే అభిప్రాయ బేధాలు కూడా ఆరోగ్యకరంగా కనిపిస్తాయి.

అహంకారంతో కూడిన ధోరణితో పని చేసే తీరు వల్ల, మాస్టరుగారి పనికి ఆటంకం కలుగుతుంది; మనలను దివ్యశక్తికి వాహకాలుగా వినియోగించుకోవడంలో మాస్టరుగారి పనికి ఆటంకం వాటిల్లుతుంది. మనలో దివ్యశక్తి యొక్క ప్రవాహానికి ఆటంకం కలిగిందంటే రాపిడి ఏర్పడుతుంది. ధ్యాన సమయంలో "కుదుపులు" రావడం వ్యవస్థలో ఆటంకం ఏర్పడటానికి సంకేతం.


అహం అనే మట్టిలో సంస్కారాలనే బీజాలు
నాటడం వల్ల పెరిగేవే ఈ వ్యక్తిగత విధులు అనే
వృక్షాలు. హృదయంలో కలిగేటువంటి సంకల్పాలు
సంస్కారాలు పుట్టిస్తాయి; వాటిని మనసు నెరవేర్చడం
కోసం పని చేస్తుంది. మనసు పని చేసే తీరులు,
ధోరణులే వృత్తులంటే. మన వృత్తులే మన
ప్రవృత్తులను నడిపించేది. వృత్తులు, ప్రవృత్తులు
కలిసి మన ప్రకృతిని (మన స్వభావాన్ని) తయారు
చేస్తాయి. ఈ ప్రకృతి త్రిగుణాత్మకం- సత్త్వరజస్తమో
గుణాలతో కూడి ఉంటుంది.

అహంకారము, సంస్కారాలు భాగస్వాములు. మనం ఉద్వేగపూర్వకంగా ప్రతిక్రియను చూపించినప్పుడు సంస్కారాలు ఏర్పడతాయి. మనలో ఉండే అహంకారమే ఈ ప్రతిక్రియను సృష్టించే తత్త్వం. సంస్కారాలు ఏర్పడేలా చేసేది ఈ తత్త్వమే. అహంలో ఈ ప్రతిక్రియ ఎందుకుంది? అహం తనను తాను చూసుకునే వస్తువుల్లో అభివృద్ధి జరిగినా లేక అపాయం కలిగినా ప్రతిక్రియను చూపిస్తుంది. ఈ ప్రతిక్రియలే ఇష్టాలు, అయిష్టాల రూపంలో వ్యక్తమవుతాయి. దీని వల్ల కలిగిన ఉద్వేగం అది నకారాత్మకం అయినా, సకారాత్మకమైనా అది ముద్రగా ఏర్పడుతుంది.

దీనికి పూరకంగా, అహం ఏయే వస్తువుల్లో తనను తాను గుర్తిస్తూ ఉంటుందో ఈ సంస్కారాలే మనకు తెలియజేస్తాయి. అహంకారము, సంస్కారము, ఈ రెండూ కలిసే మాయను సృష్టిస్తాయి. మన గ్రహించే జ్ఞానాన్ని వడపోసేస్తాయి, ఫలితంగా సత్యాన్ని యథాతథంగా దర్శించలేము; ఉన్నదున్నట్లుగా గ్రహించలేము.

అహం అనే మట్టిలో సంస్కారాలనే బీజాలు నాటడం వల్ల పెరిగేవే ఈ వ్యక్తిగత విధులు అనే వృక్షాలు. హృదయంలో కలిగేటువంటి సంకల్పాలు సంస్కారాలు పుట్టిస్తాయి; వాటిని మనసు నెరవేర్చడం కోసం పని చేస్తుంది. మనసు పని చేసే తీరులు, ధోరణులే వృత్తులంటే. మన వృత్తులే మన ప్రవృత్తులను నడిపించేది. వృత్తులు, ప్రవృత్తులు కలిసి మన ప్రకృతిని (మన స్వభావాన్ని) తయారు చేస్తాయి. ఈ ప్రకృతి త్రిగుణాత్మకం-సత్త్వరజస్తమో గుణాలతో కూడి ఉంటుంది.

మన ప్రకృతిలో ఉన్న లక్షణాలను బట్టి మనం కొన్ని పనులు పదే పదే చేస్తూ ఉంటాం. భోజనప్రియుడు ఎప్పుడూ హోటళ్ళకు వెడుతూ ఉంటాడు. సర్ఫింగ్ చేసేవాడు ఎప్పుడూ సముద్ర తరంగాలపై సర్ఫింగ్ చేస్తూ ఉంటాడు. సినిమా పైత్యం ఉన్నవాళ్ళు ఎప్పుడూ సినిమాలకు వెడుతూ ఉంటారు. అటువంటి కార్యకలాపాలు ఒక ప్రత్యేక తరహా సంస్కారాలు ఏర్పడేలా అనుకూలంగా ఉంటాయి; ఒక్కొక్క వ్యక్తి స్వభావాన్ని బట్టి ఒక్కొక్క విధంగా ఉంటారు. ప్రతీ జన్మలోనూ నిరంతరాయంగా ఇవే కార్యకలాపాలను చేయడం వల్ల



సంస్కారాలు ప్రోగయ్యి మన ప్రకృతిని(స్వభావాన్ని) సుస్పష్టంగా తయారు చేస్తాయి. దీన్నే మనం ప్రారబ్ధం(విధి) అని అంటాం.

మన వ్యక్తిగత విధులను సృష్టించుకున్నది మనమే. కాని దివ్యమైన విధి అనేది ఒకటుంది – ఆ విధిని మనం నెరవేర్చుకోగలిగేది మనం వ్యక్తిగతంగా సృష్టించుకున్న ప్రపంచాలను మనం విలీనం చేసుకోగలిగినప్పుడే; దీన్నే మనం వ్యక్తిగత ప్రళయం అంటాం.

ఈ ప్రయోజనం కోసమే పతంజలి మహర్షి యోగపథాన్ని అందించినది. దీని ద్వారా మనం వృత్తులను నిరోధించగలుగుతాం; లేకపోతే ఈ వృత్తులు మన విధిని సృష్టించి ఈ మాయా వలయంలో తిరుగుతూ ఉండేలా చేస్తాయి. ఈ ప్రయోజనం కోసమే పూజ్య బాబూజీ మహారాజ్ వృత్తులను పెంపొందించే సంస్కారాలను తొలగించుకునే పద్ధతులను రూపొందించారు. చిత్త వృత్తి నిరోధః అనేది ఒక యోగస్థితి. వృత్తులకు ఆజ్యం పోయడం వల్ల ప్రయోజనం లేదు; అందుకే దాన్ని అ-యోగ్య అంటారు, అంటే యోగం కానిది అని.

దురదృష్టవశాత్తు, తాను చేసుకున్న సృష్టిని సంరక్షించుకోవడమే అహం యొక్క ప్రవృత్తి. తనను తాను వృత్తుల్లోనూ, ప్రవృత్తుల్లోనూ, ప్రకృతిలోనూ, ప్రారబ్ధంలోనూ చూసుకుంతూ ఉంటుంది అహం. ఇది పరివర్తనను కష్టతరం చేస్తుంది. మన ప్రియతమ చారీజీ అంటూండేవారు: మూర్ఖుడైనా కూడా పొరపాటు అయిపోయిన తరువాత తన పొరపాటును గ్రహిస్తాడు, గ్రహిస్తే గనుక; తెలివైన వ్యక్తి, పొరపాటు చేస్తున్న సమయంలో గ్రహిస్తాడు; వివేకవంతుడు, ఆ తప్పులు జరుగక ముందే గ్రహించి వాటిని నివారించుకోగలుగుతాడు. తాను చేసేవి తప్పులని తెలిసుండీ, మొండిగా తాను చేసే పనులు సరైనవే అని పిడివాదం చేసే వ్యక్తిని ఏ కోవలో ఉంచాలి? అటువంటి వ్యక్తిలో పరివర్తన ఎలా వస్తుంది? తీరిక లేకుండా తన సృష్టిని తాను నిర్మించుకునే పనిలో ఉన్నవాడు తన వ్యక్తిగత ప్రళయాన్ని ఎలా ప్రారంభిస్తాడు? రాగి బంగారంగా మారాలంటే ఎప్పటికైనా అవుతుందా? మనలను మనం ఎందుకు మార్చుకోలేకపోతున్నామో బహుశా మనకిప్పుడు వివరణ దొరికినట్లుగా ఉంది. బాబూజీ వివరించిన 23 వృత్తాల చిత్రంలో అహానికి సంబంధించిన వృత్తాలు మాయా వలయాలకు ఆధారంగా ఎందుకున్నాయో కూడా విశదమవుతుంది.
సంస్కారాలు ఏర్పడకుండా ఉదాత్తమైన కార్యాలను చేసే విధంగా మన జీవనశైలిపై పట్టు సంపాదించేటువంటి అంతరంగ శిక్షణను సహజమార్గం అందిస్తున్నది. సంస్కార భారాన్ని తొలగించడం తేలిక. సాయంకాల శుద్ధీకరణ ప్రక్రియ ద్వారా ఏ రోజుకారోజు సంస్కారాలను తొలగించుకోవచ్చు. వ్యక్తిగత సిట్టింగుల ద్వారా ఈ జన్మ యొక్క గతానికి సంబంధించిన సంస్కారాలను తొలగించవచ్చు. గత జన్మల సంస్కారాలను భండారల్లో, మాస్టరుగారి భౌతిక సన్నిధిలో జరిగేటువంటి సామూహిక ధ్యానాల్లో తొలగించుకోవచ్చు; అభ్యాసి గనుక అంకితభావం గలవాడైతే లయావస్థకు చేరుకోవడానికి అసలు సమయం పట్టదు కూడా.

సంస్కారాలు ఏర్పడకుండా ఉండటం అనేది పెద్ద సమస్యే. ఈ ప్రపంచంలో ఉంటూ ముద్రలేర్పడకుండా ఉండటం అంటే బొగ్గు గనిలోకి వెళ్ళి మసి అంటకుండా బయటకు రావడంలాంటిది. గాలివానలో నడుస్తూ తడవకుండా ఉండటం లాంటిది. వానను ఆపలేము గాని రైన్ కోట్ వేసుకుని తడవకుండా మనలను మనం కాపాడుకోగలం. మన మనసుకు, హృదయానికి “రైన్ కోట్” లా పని చేసేది ఏది, ఉద్వేగభరితమైన పరిస్థితుల్లో కూడా వాటి ప్రభావం లేకుండా కాపాడగలిగేది ఏది? ఆ భగవంతుని పట్ల ప్రేమలో తడిసిపోయిన

నిరంతర స్మరణ అనే కవచం ద్వారా మనలను మనం సంరక్షించుకోవచ్చు.

నిరంతర స్మరణ అనేది ఒక ప్రత్యేకమైన వడపోసే సాధనం. మన చేతనావస్థలో ఈ ముద్రలు మరకలు సృష్టించకుండా వడపోసేస్తుంది. వినమ్రత అనే రక్షణ కవచంతో నిరంతర స్మరణ అహాన్ని వడపోసి, పక్షపాత ధోరణుల ప్రభావాల నుండి కాపాడుతుంది; తద్వారా మన దివ్య గమ్యస్థానం మన దృష్టిలో స్పష్టంగా కనిపించేలా చేస్తుంది. మనం గ్రహించిన జ్ఞానం, మన సృష్టికర్త పట్ల ప్రేమలో హృదయం సంపూర్ణంగా నిమగ్నమై ఉన్నవాడికి, ఐహిక విషయాలు, భ్రాంతితో కూడిన విషయాలూ కూడా అసాధారణంగా, దివ్యంగా మారిపోయతాయి. భగవంతుడు దివ్యమైనవాడైనప్పుడు, ఆయన సృష్టి కూడా దివ్యమైనదే; ఎందుకంటే మూలము, దాని ప్రభావమూ రెండూ ఒక్కటే కాబట్టి. మొత్తం అంతా దివ్యంగా మారిపోతుంది.

ప్రేమతోనూ, గౌరవంతోనూ,
కమలేష్

పూజ్య శ్రీ బాబూజీ మహారాజ్
123 వ జయంతి సందర్భంగా
ఏప్రిల్ 29, 30 మరియు మే 1,2022 తేదీల్లో

heartfulness™
advancing in love